వనితాలోకం:

# అందని ఆదర్శాలు

"ఆడవాళ్ళలో కనబడే ముఖ్య లక్షణాలు పిరికితనం, శరీర దౌర్బల్యం, అసూయ, కుతూహలం మొదలైనవి. వారి మనసులు మెత్తగా ఉండాలి. నడకలో నెమ్మదితనం వుండాలి. మాట సరిగ్గా వినపడకూడదు. తెలివితేటలు, వ్యక్తిత్వం అసలు వుండకూడదు. ఆడవాళ్లు బతికే వాతావరణం ఆ విషయాలని ప్రతిక్షణం జ్ఞాపకం చేస్తూ వుంటుంది. వాళ్లు మారటానికి ప్రయత్నిస్తే ఈ ప్రపంచంలో నెగ్గుకు రాలేరు. చాలా చిక్కులు ఎదురవుతాయి..." ఇంకా ఆ ధోరణిలోనే చెప్పుకుపోతోంది అన్నపూర్ణ. కొందరు ఆ మాటలకి విరగబడి నవ్వుతారు. కొందరు 'అబ్బబ్బ! వట్టి సెనిలిటీ! ఇటువంటి ముసలాళ్ల కబుర్లు వినటం ఎప్పటికి తప్పుతుందీ' అనుకుంటారు. కొత్త చదువుకున్న యువతులు కోపంతో ముఖాలు పక్కకి తిప్పుకుంటారు. వారిని చూసి అన్నపూర్ణ తనలో తను నవ్వుకుంటుంది.

* * *

అన్నపూర్ణ ఒక సామాన్యకుటుంబంలో పుట్టింది. ఒక్కడే తమ్ముడు. చెప్పుకోతగ్గ ఐశ్వర్యం గానీ, అదృష్టం గానీ ఆమె చవి చూడలేదు. దురదృష్టం అంతకన్నా లేదు. అన్నపూర్ణ మామూలుగా జీవించివుంటే ఏ చిక్కూ వుండేదికాదు. ఏ థర్డుఫారంవరకో చదివి ఓ అబ్బాయిని పెళ్ళాడి వుండేది. కానీ ఆమెకి 'ఎడ్వెంచర్' అంటె యిష్టం. కుటుంబ పరిస్థితులు కూడా అందుకు కలిసివచ్చాయి. అందరి అమ్మాయిల్లాగా కాకుండా చిన్నప్పుడు అన్నపూర్ణ చాలా సరదాగా వుండేది. బుద్ధిపూర్వకంగా ఎవరినీ నొప్పించి ఎరగదు. మనిషిలో ప్రత్యేకమైన అందం వుండేది కాదు; కానీ జీవితపు సుడిగుండాలలో అడుగు పెట్టని అమాయకత్వము, ఉత్సాహము ఆ ముఖంలో ఆకర్షణ తెచ్చేవి. జీవితంలో ఏదో సాధించాలనే దీక్షని ఆమె కళ్లు దాచలేక పోయేవి.

అటువంటి ఆదర్శమే ఆమెను విచిత్రమైన అనుభూతులకి గురిచేసిందని చెప్పవచ్చు. ఎందుచేతనంటే చేతులార అన్నపూర్ణ జీవితంలో కొన్ని ముప్పులు తెచ్చుకుంది. సంఘర్షణలకీ ఒడిదుడుకులకీ తావు ఏర్పరుచుకొంది. కొందరు స్త్రీలు అచ్చుపోసినట్లు ఒకరకమైన ప్రవర్తననీ, మాటలపొందికనీ, భావాలనీ అలవరచుకుంటారు. వాళ్ల జీవితాలు ఒక ధోరణిలో నడుస్తాయి. ఒకవిధంగా పరిపూర్ణమై పోతాయి. వానికి మంచి అనీ చెడు అనీ పేర్లు పెడతాము. కానీ అన్నపూర్ణని అలా అనటానికి భయపడేవారందరూ. ఆమె జీవితాదర్శమే వేరు. దానిని సాధించటానికి మార్గమే వేరు.

**కొమ్మూరి ఉషారాణి**

అన్నపూర్ణ స్కూలు ఫైనలు చదవటానికి చాలా తంటాలు పడవలసి వచ్చింది. ఆ తర్వాత పై చదువులకి మద్రాసు వెళతానంది. రెండురోజులు అన్నం మానేసి పడుకుని ఏడ్చింది. గోల చేసింది. 'దీనికి చదువెందుకు? రేపు పెళ్ళయిందంటే చాకలి పద్దులు చూచుకోవటానికేగా. స్కూలు ఫైనలు చాలులే' అన్నాడు తమ్ముడు వెటకారంగా. ఇంట్లో ముసలమ్మలూ, తల్లీ, మేనమామలు అన్నపూర్ణకి అడ్డు తగిలారు. 'ఆరోగ్యం చెడిపోతుందమ్మా! రెస్టు తీసుకో. వచ్చేయేడు చూద్దాంలే' అని తండ్రి బుజ్జగించాడు. ఆ సమయంలో యింట్లోవారంతా పరమశత్రువుల్లాగా కనిపించారు అన్నపూర్ణకి. కానీ చివరకి తండ్రి మెత్తబడ్డాడు. మద్రాసుకి రైలెక్కుతూ తన ఆదర్శమేదో సగం ఫలించినట్లే మురిసిపోయింది అన్నపూర్ణ. పైకి నవ్వుతున్నా తమ్ముడి ముఖంలో జెలసీ, బంధువుల ముఖంలో ఉక్రోషం, తల్లిముఖంలో దిగులు, తండ్రికళ్లలో కూతురు సుఖపడాలనే కాంక్ష అన్నపూర్ణ మనసుని కలచివేశాయి.

అన్నపూర్ణ జీవితంలోని మొదటి అధ్యాయం హోస్టలు, కాలేజీతో ప్రారంభమయిందని చెప్పవచ్చు. తోటి విద్యార్థిబృందం, లెక్చరర్లూ ఆమె అంటే చాలా యిష్టపడేవారు. కాలేజీ వార్షికోత్సవాలలో గ్లో పాడేది ప్రార్థనగీతాలుపాడేది. కొందరు విద్యార్థినులతో మటుకు అంతగా కలవలేకపోయేది. విద్యార్థులను గురించి వారు రహస్యాలు మాట్లాడుకున్నా, క్లాసులు ఎగేసి షికార్లు కొట్టినా ఆమెకి నవ్వొచ్చేది. ఇద్దరు పురుషులు కలసినప్పుడు స్త్రీలను గురించి చనువుగా మాటాడుకుంటారా? ఎంతో గంభీరంగా వుంటారు. కానీ ఆడవాళ్ళకుండే బలహీనతే అది. ప్రేమ, ప్రేమంటూ చప్పున కన్నీళ్ళు పెట్టుకుంటారు; అనుకునేది.

తోటి విద్యార్థులతో కలసి ఎక్స్కర్షనకి వెళ్లేది. అందరితో కలసిపోయి చక్కటి స్నేహాలు ఏర్పరుచుకునేది. కానీ విద్యార్థినులు స్వేచ్ఛగా తిరిగినంత మాత్రాన కొందరు చులకనగా చూడటం, క్లాసు జరుగుతున్నంతసేపూ అమ్మాయిలను గురించి ఏదోస్సు వేదాంతా అనే కొందరు లెక్చరర్ల తాపత్రయం ఆమెని కలవరపెట్టేవి. ఎందుకో ఆమె ఆశించిన మాధుర్యం కనపడలేదు ఆ విద్యార్థి జీవితంలో.

బి. ఏ. పూర్తవగానే ఉద్యోగం చెయ్యాలని సంకల్పించింది. తల్లిదండ్రులని మద్రాసు రప్పించుకుంది. 'ఉద్యోగమెందుకు? పెళ్లి చేసేసుకో' అన్నారు చాలామంది. 'ఆ అమ్మాయికేం తెలుస్తుంది. మీరు చూసి చెయ్యండి' అని కొందరు అన్నపూర్ణ తండ్రిని మందలించారు. ఆ మాటలు వింటుంటే అన్నపూర్ణకి నవ్వొచ్చింది. తనకి పెళ్లి ఒకరు చెయ్యటమేమిటి? తనకు పతి కాబోయే వానిని మరొకరు వెతకడమేమిటి? ఆమాత్రం వెతుక్కునే తెలివితేటలూ అవకాశాలూ తనకి లేవా అనుకుంది.

పెళ్లి అంటే జీవితంలో ఒక కెరియర్ గా పరిగణించే స్త్రీజాతి వరాన్వేషణవిషయంలో జాగ్రత్తగా ప్రవర్తించటమే శ్రేయస్కరమనీ, 'ఎడ్వెంచర్' మొదలెడితే అపాయానికి గురి అవగలరనీ అన్నపూర్ణకి స్ఫురించలేదు. స్త్రీల వైవాహిక జీవితాన్ని గురించీ, వ్యక్తి వికాసాన్ని గురించీ ఏవో ఆశయాలు నిర్మించుకుంటూ అన్నపూర్ణ జీవితంలో రెండో అధ్యాయంలోకి ప్రవేశించింది.

ఒక ఆఫీసులో ఉద్యోగం దొరికింది. 'నీకు తండ్రి లేడా? బాల వితంతువువా?

మీ కుటుంబం చాలా ఫార్వర్డుగా వుంటుందా?' అని కొందరు ప్రశ్నలవర్షం కురిపించారు. తన కుటుంబంలోని పెద్దలకు ఉన్న ఆశయాలు, ఆదర్శాలు వున్నాయనీ అందుకే తనకి అటువంటి అవకాశాలు లభించాయనీ గర్వంగా చెప్పుకునేది. ఆ విషయాలు ఆమె అంతరాంతరాల్లో గర్వకారణంగానే వున్నా, ఎందుకో విసుగు, రోషము, వాతావరణంతో సమన్వయించుకోలేని నిస్సహాయత ఆమెని బాధించేవి.

ఇంట్లో ఒకపూట అలస్యంగా లేస్తే 'అది డొక్కాడ వుద్యోగం చేస్తోంది' అనేది అమ్మమ్మ. 'ఎందుకే అలా చిక్కిపోతున్నావు? ఏమండీ! దీనికేమైనా టానిక్కు యిప్పిద్దురూ! మరీ బలహీనం అయిపో




త్వరగా నురగను తెచ్చు సన్‌లైట్ బాద కుండ
తెల్లగాను మరియు ప్రకాశవంతముగాను ఉతుకును



నేను అదృష్టవంతుడను. ఎందుకనగా నా భార్య సన్‌లైట్ సబ్బుతో నా బట్టలను ఉతికి రక్షించును. సన్‌లైట్ యొక్క చాల ఎక్కువైనటువంటియు, త్వరగా పనిచేయునటువంటియునైన నురగ మలినమునంతటిని బట్టలను బాదకుండ తొలగొట్టును. ఈ విధముగా నా బట్టలు చాల కాలముండును. అందువలన నా ఖర్చు తగ్గును.



మీరు సన్‌లైట్ సబ్బుతో బట్టలను సులభముగా ఉతుకుటచే మీకు ఎక్కువ తీరిక ఉంటుంది. సన్‌లైట్ యొక్క దుబ్బైన నురగ మలినమును బయటికి తరిమివేసి రంగు బట్టలను మిక్కిలి ప్రకాశవంతముగా చేయును.




ఇండియాలో తయారుచేయబడినది.

# ★ అందని ఆదర్శాలు ★

తోంది. అమ్మాయి! ఆరోగ్యం విషయం చూచుకో రేపు పెళ్ళి......' అని దీర్ఘాలు తీసేది తల్లి. ఆ అలంకరించుకోవటం అలంకరణ అనే మాటలు వింటుంటే అన్నపూర్ణకి తలగొట్టేసినట్లనిపించేది. "ప్రపంచంలో స్త్రీలు తమ పాత్రలను సక్రమంగా నిర్వహించాలంటె పురుషులని సంతుష్టపరచడం కోసం అలంకరణ అనేదిమాని వేయాలి. నేనే గనుక ఒక స్త్రీగా జన్మిస్తే, స్త్రీ కేవలం పురుషుడి ఆనందంకోసం సృష్టింపబడిందన్న భావాన్ని ఎన్నటికీ అంగీకరించను" అన్న బాపూజీ వాక్యాలు జ్ఞప్తికి వచ్చేవి.

ఇంట్లో ఆమె కోసం స్నేహితులు అతిథులు వచ్చినప్పుడు తమ్ముడు విసుక్కునేవాడు. తండ్రి అదోలా చూచేవాడు. అమ్మలక్కలు విచిత్రంగా చూసి దూరంగా జరిగేవారు. ఆ చిన్న చిన్న సంఘటనలు అన్నపూర్ణ మనసుని కలతపెట్టేవి కావని చెప్పవచ్చు. కానీ అందరిలాగా లేకుండా కొత్తగా జీవించాలనే తన ఆదర్శానికీ పరిస్థితులకీ సమన్వయం కుదరకపోతే, దానిని ఎదుర్కొనే మనోనిబ్బరం లేక గిలగిల్లాడేది. ఆ ఆరాటాన్ని అర్థం చేసుకునేందుకు యింట్లో ఒక్క అక్కగానీ చెల్లాయిగానీ వుంటే బాగుండుననిపించేది. 'మరి అక్కడే వుంది స్త్రీ పురుషులకి తేడా!' అనేది అంతరాత్మ.

ఆ సంఘర్షణలమధ్య నలిగిపోతూ, విచిత్రంగా కనపడే అన్నపూర్ణ తత్వం చాలా మందికి అంతు చిక్కలేదు. ఆమెకు పరిచయమైనవ్యక్తులలో కొందరు ఆమెను గౌరవించేవారు. పైకి తియ్యగా మాట్లాడినా కొందరు 'అదోరకం మనిషి' అనుకునేవారు. ఆ భావాలు చూచాయగా బహిర్గతమయేవి. అవి అర్థం చేసుకోలేనంత అమాయకురాలు కాదు అన్నపూర్ణ. కానీ ఏదో మొండితనంతో అవన్నీ పట్టించుకోకుండా తిరిగేది. ఆడవాళ్లు వట్టి పిరికివారనీ, కొన్ని పనులకి తగరనీ హెచ్చుతగ్గులతో మాట్లాడితే భరించలేకపోయేది. ఆ చిల్లరభావాలని పోగొట్టాలనీ స్త్రీలు పురుషులతో సమాన ప్రతిపత్తిని కోరాలనీ వాదించేది. కొందరు మైత్రిని వదిలిపెట్టారు. కొందరు తప్పించుకు తిరిగేవారు. అలా అన్నపూర్ణ జీవితం ఒక ఎడారిలా తయారయింది.

ఒకరోజు బజారు వెళ్లి తిరిగి వస్తుంటే ఎరుగున్న వ్యక్తి కనిపించాడు. చీకటిపడుతోంది. బస్సుదాకా దిగబెడతానని కూడా అన్నాడు. అన్నపూర్ణకి అలాంటి 'గార్డియన్సు' ను చూస్తే చెడ్డ చిరాకు...కానీ అతను 'సంరక్షిస్తాను' అనికూడా నడుస్తుంటే సంతోషం కలిగింది. కాస్సేపైన తరువాత బీచికి పిలిచాడు. అన్నపూర్ణ సరే నంది. నిరాకరించటానికి ఆమెను ఆత్మాభిమానం వెనక్కిలాగింది. రావనటము కేవలం తనమీద తనకే నమ్మకం లేదని నిరూపించటమె అనుకుంది. దొంగసాకులు చెప్పి సిగ్గభినయిద్దామనిగానీ నాలుగు చివాట్లు పెడదామనిగానీ ఆ క్షణంలో ఆమెకు అనిపించలేదు. తన 'సంస్కారానికి' అనుగుణంగా ప్రవర్తించాను కదా అనుకుంటూ అతన్ని అనుసరించింది. కానీ తెలిసిన వాళ్లు కనిపించగానే అతను దాక్కోవటానికి ప్రయత్నించటము, ఏదో భయంగా మాట్లాడటం ఆమె గమనించక పోలేదు. అతని మాటల్లో, నవ్వులో ఏదో అసహజభావం కనిపించింది. అతని ప్రవర్తనలో పెద్ద లోపం లేకపోయినా, అన్నపూర్ణ ఒక స్త్రీ అని మరచిపోయి మసలలేకపోయాడు. ఆ రాత్రి అన్నపూర్ణకి నిద్రపట్టలేదు. తన ఆదర్శాలన్నీ ఏమయిపోతాయో, ముందు తన పరిస్థితిలో మార్పు వస్తుందో రాదో అనే అనుమానం కలిగింది.

అన్నపూర్ణకి తండ్రి సంబంధాలు వెతకాలని సంకల్పించాడు. ఆమె అడ్డు చెప్పలేదు.



ఆమెలోని ఉత్సాహం అప్పటికి సగం అంతరించిపోయింది. కానీ ఆ వచ్చిన వాళ్ళు వేసే ప్రశ్నలూ, ఉద్యోగం మానె య్యాలనే పరతూ ఆమెని చికాకు పరిచాయి. తనకు నచ్చిన వరుణ్ని తానే

వెతుక్కోవాలనుకుంది. ఆమెలో అలాటి భావం కలిగించిన వ్యక్తిని యింటికి తీసుకు వెళ్ళింది. అందరికీ పరిచయం చేస్తుంది. తండ్రి పెద్దగా సంతోషం కనబరచక పోయినా నిరుత్సాహపడలేదు. రెండుమూడు

సార్లు మాట్లాడి స్నేహంగా మసలినంతలో అన్నపూర్ణకి అతని తత్వం బోధ పడదు. అతని అభిప్రాయాలు, అభిరుచులు తెలియకపోతే తన దాంపత్య జీవితమంతా దుఃఖమయంగా తయారవవచ్చు





## ఆనందముగానున్న కుటుంబముయొక్క చిత్రము!

ప్రతి చిరునవ్వులో ఒక గాథ వుంది. ప్రత్యేకం, నా కుటుంబం ముఖాలందుగల ప్రకాశమాన చిరునవ్వులలో. అయితే, ఇవ్వాళ నేను ఫోటో తీస్తున్నప్పటిలాగ ఆరోగ్యముగానున్న కుటుంబం కాదు లోగడ. కొద్ది మాసాల క్రితం నా భర్త తరచుగా జబ్బు పడుతుండేవారు. అందుచేత రాబడి తగ్గింది. దాన్నిమించి నా ముగ్గురు బిడ్డలూ చిక్కిపోతుండేవారు, కులాసాగా లేరు. వాళ్ల టీచరుతో అకస్మాత్తుగా జరిగిన సంభాషణవల్ల ఈ యవస్థ అంతటికీగల కిటుకు తెలిసింది. నా మనోబాధంతా చెప్పాక ఆమె ఈలా అన్నది: 'నా స్వంత ఊహకు క్షమించాలి. మీరు వాడే వంట క్రొవ్వుతో సంబంధించి యుండేమో ఈ సమస్య?'

చాల ఖరీదైన విడిగా అమ్మే శ్రేష్ఠమైన క్రొవ్వుపదార్థములను కొంటున్నాను అని చెప్పాను; సందేహం పోగొట్టే సమాధానం అని అనుకొన్నాను. ఆమె తక్షణం ఇలా జవాబిచ్చింది: 'విడి క్రొవ్వుపదార్థాలు ఎంత మంచివైనా మురికి చేతులు, ఈగలచేత ఎల్లప్పుడూ తాకబడుతాయి. అంటే అవి అపరిశుద్ధమై జబ్బును తీసుకొనివస్తుంది.'

వెంటనే డాల్డా వనస్పతిని కొనమని ఆమె సలహా ఇచ్చింది. ఎందుకంటే, ముందు, ముఖ్యంగా, డాల్డా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఏ పురుగులూ సీలుచేయబడ్డ డబ్బాలో చొరబడలేవు, డాల్డా వనస్పతిని తయారుచేయువారు శ్రేష్ఠస్థితి కలిగేవరకూ డబ్బాను బైటకు పోనీయరు.

ఆమె చెప్పింది నిజం అని నాకు నమ్మకమైంది. వెంటనే మా కుటుంబం డాల్డాతో వండిన పదార్థములంటే ఇష్టపడుటకు మొదలుపెట్టారు. ఆహారమునుండి డాల్డా తీసుకొనివచ్చు సహజ రుచులంటే వారికి మిక్కిలి ఇష్టము. గాలి చొరకుండా సీలుచేయబడ్డ డబ్బాలలో డాల్డా వనస్పతిని కొనుటవల్ల అది ఎల్లప్పుడూ పరిశుద్ధమైనది, తాజాది, ఆరోగ్యకరమైనది, అని నమ్మొచ్చు. డాల్డా వనస్పతి నా కుటుంబాన్ని రోజంతా, సుఖంగా, ఆరోగ్యంగా, సంతుష్టిగా, యుంచుతున్నదని ప్రత్యక్ష నిదర్శనంగా ఈ ఛాయా చిత్రాన్ని భద్రపరుస్తాను. నా ఛాయా చిత్రంలాంటిది మీకు కావాలంటే మీ ఆహారాన్నంతా డాల్డా వనస్పతితో వండండి. ఇవ్వాళే ఒక డబ్బాను తీసుకొనండి. 10 పౌన్లు, 5 పౌన్లు, 2 పౌన్లు, 1 పౌను మరియు ½ పౌను డబ్బాలలో అమ్మబడు చున్నది. డాల్డాలో ఇప్పుడు విటమినులు ఎ,డి యున్నవి.

మంచి వంట క్రొవ్వును
యెన్నుకొనుట ఎలాగ?
ఉచిత సలహాకు ఇవ్వాళే క్రింది
అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్ట్ బాక్సు నంబరు ३५३, బొంబాయి 1




పెట్టుతోనున్న
డబ్బాకై చూడండి

# డాల్డా వనస్పతి

వంటకు దివ్యమైనది—ఖర్చు తక్కువ

HVM. 220-X52 TL

## ★ అందని ఆదర్శాలు ★

అందుకని ఏ నిశ్చయానికీ రాలేక జాగారం చేస్తుంది. నాలుగు నెలలు గడిచిపోతాయి. అన్నపూర్ణకి అతని తత్వం అప్పుడప్పుడే కొంచెంగా బోధపడుతుంది. వదిలించుకోవటానికి తంటాలు పడుతుంది. అతనితో పరిచయం, ఒకరి భావాలొకరు తెలుసుకోవాలని పడిన తాపత్రయం అన్నపూర్ణ మనసులో ఒకరకంగా హత్తుకుపోయాయి. ఆ 'పర్యవసానాన్ని' వెంటనే విగ్రమించుకోలేకపోతుంది. ప్రపంచాన్ని దులుపుకు తిరగలేకపోతుంది. 'అతనికేం మొగాడు! ఆడవాళ్లయిన తరువాత సర్దుకుపోవాలి గాని ఈ ఆశయాలేమిటి? అభిరుచులేమిటి? అయినా అలా మనుష్యులని కనిపెడదామని ఎన్నాళ్లని తిరుగుతావు? మా కాలంలో యివన్నీ వుండేవా?' అంటారు పెద్దవాళ్లు. అతను మట్టుకు స్నేహితులతో హుషారుగా కబుర్లు చెబుతూ 'పాపం! ఆ అమ్మాయి హృదయం నాకోసం తపించిపోతోంది. పెళ్ళి చేసుకుందామనే అనుకున్నాను. కానీ మా అమ్మ పట్టి చాదస్తపు మనిషి. పెళ్ళికి ససేమిరా ఒప్పుకోనంది' అన్నాడు. అలాటప్పుడు సంబంధం తప్పిపోవటమే మంచిదని స్నేహితులు అభినందించారు. అన్నపూర్ణకి మటుకు పురుషులతో అలా పరిచయం చేసుకుని స్నేహంగా మసలటం, కొన్నాళ్ల తరువాత వివాహం చేసుకో సంకల్పించటం ఆచరణయోగ్యం కాదని ఆప్తులు కొందరు మందలించారు.

తనకు న్యాయంగా సత్యంగా తోచిన భావాలని అన్నపూర్ణ ఎప్పుడూ విశ్వసించేది. కాని వాటిని తుదంటా ఆచరించే మనోనిగ్రహాన్ని కోల్పోయింది. తోటికుటుంబాలలోని అమ్మాయిల్లాగా ఆమె జీవితం ఒక ఒరవడిలో పడవలేదని తల్లి కళ్ళనీళ్ళు పెట్టుకున్నప్పుడు, బాహ్యప్రపంచంతో తన జీవితం అతకక సుడిగుండాలు ఏర్పడినందుకు అన్నపూర్ణ చాలా విచారించేది. ఆమె జీవితంలో ఎగుడుదిగుళ్లు వుండకూడదని ఎప్పుడూ ఆశించలేదు. వాటిని ఉత్సాహంతో దాటుకుపోయి మిగతా వారికి దారి చూపాలని కోరుకుంది. కానీ అంతకంతకూ పరిస్థితులు విషమించి అవరోధాలు ఏర్పడుతూనే నీరసించింది. తన చుట్టూ ఎవరో కొన్ని తీగెలని అల్లారనీ వాటిని ఛేదించితేగానీ మంచి రోజులు రావనీ అనుకుంది.

ఆ తర్వాత అన్నపూర్ణకి మామూలుగా పెళ్ళయింది. వివాహంముందు భర్తని ప్రేమించటానికీ, అర్థం చేసుకోవటానికీ, 'ఆశయాలలో సమన్వయం' కుదర్చటానికీ ఆమె శ్రమపడలేదు. సంపాదించే మొగుడు, ఒక యిల్లూ వుంటే శాంతి దానంతటదే కలుగుతుందనుకుంది. కానీ 'నీకేం తెలీదులే, ఎంత చదువుకున్నా ఆడదానివేగా!' అనిభర్త లాలించినప్పుడు ఆమె హృదయంలో అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లేవి. అతనికి కావలసినట్లు ఆమె అలవాట్లనీ, అభిరుచులనేగాకుండా భావాలని కూడా మార్చుకోవలసి వచ్చింది. ఆ సమయాలలో అన్నపూర్ణ తీవ్రమైన మానసిక ఆందోళనకి గురి అయేది. అంతేకాదు, అతన్ని సంతోషపరచటానికి అణకువ అభినయించవలసి వచ్చినా, తేలతనం నిరూపించవలసి వచ్చినా చచ్చేంత సిగ్గుతో కుంగిపోయేది. ఇంతకీ అన్నపూర్ణ ఒక సామాన్య స్త్రీగా మారిపోయింది. ఉత్సాహం తొణికిసలాడే యువతుల్ని చూస్తే తన చరిత్ర జ్ఞప్తికివచ్చి నవ్వుకుంటుంది.

అన్నపూర్ణ జీవితాన్ని కొందరు విషాదాంతమంటే అనవచ్చు. ఆమెలోని సహజశక్తులు ఉత్సాహము నశించటానికి కొంతవరకు సామాజిక పరిస్థితులు వాతావరణం మాట నిజమే. కానీ ఆ అపజయానికి ఆమె దౌర్బల్యంకూడా కొంత కారణమే. అన్నపూర్ణ జీవితంలో కొన్ని ఆదర్శాలని నిర్మించుకుంది. కానీ వాటికనుగుణంగా జీవించలేకపోయింది. సమాజంలో కొన్ని ఆశయాలు ఫలించి మార్పు రావాలంటే వ్యక్తులమధ్య పరస్పర సహకార సమన్వయాలుండాలనీ, ఆసాధన కొరకు ఎన్నో కష్టాలని ఎదుర్కోక తప్పదనీ ఆమె గ్రహించలేకపోయింది. అంతేకాదు, అవి కార్యరూపం దాల్చటానికి కొంతకాలం పడుతుందని ఊహించలేక


